క్లుప్తంగా

పరీక్షా ప్యాడ్‌ల అందజేత

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని మోడల్ స్కూల్‌లో మంగళవారం సైన్స్ ఫెయిర్‌కు హాజరైన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాధకిషన్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మోడల్ స్కూల్ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. నత్తనడకన కొనసాగుతున్న పనులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈకి ఫోన్ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండలంలోని నార్లాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ అమరసేనా రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల పని దినాల్లో భాగంగా గ్రూపుల వారీగా ఉపాధి హామీ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ్, వార్డు సభ్యులు, కూలీలు, పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన



చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న ఆర్ఐ నాగరాజు

చిలప్‌చెడ్(నర్సాపూర్): పౌరహక్కులు తెలుసుకోవడం వల్ల ప్రజాసమస్యలు దూరం అవడంతో పాటు, గ్రామస్తుల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని ఆర్ఐ నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని గౌతాపూర్ గ్రామంలో పౌరహక్కుల సదస్సు నిర్వహించామన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
మెదక్ రూరల్: మండలంలోని చిట్యాల గ్రామంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ మోహన్‌రెడ్డి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకటేశం, వసతి గృహ అధికారి తులసీరామ్, ఆర్ఐ నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నిత్యావసరాల వస్తువులు అందిస్తున్న మిత్రులు

తూప్రాన్: పట్టణానికి చెందిన రేపల్లె వెంకటేష్ (40) రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబ సభ్యులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. మృతుడికి 10, 8వ తరగతి చదువుతున్న ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ క్రమంలో 1997–98 పదో తరగతికి బ్యాచ్ చెందిన తోటి మిత్రులు వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచారు. పూర్వ మిత్రులందరూ ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున సేకరించి మొత్తం రూ.80 నగదును, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేష్ మిత్రులు సర్గల నర్సింలు, రమేశ్, కిరణ్, భూమేశ్, రజాక్, భాస్కర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కట్టుకాల్వ పరిశీలన

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో చెరువులకు, కుంటలకు గల కట్టు కాల్వలు, పిల్ల కాల్వలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఇరిగేషన్ ఎస్ఈ యేసయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్టుకాల్వను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. వీరి వెంట ఈఈ శ్రీనివాస్, ఏఈ అనూరాధ, ఎస్ఐ సందీప్‌రెడ్డి, సర్వే అధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డీఈఓ రాధాకిషన్ అన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండలం కూచారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలని, సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

టేక్మాల్(మెదక్): పదోతరగతి పరీక్షల్లో ప్రతీ విద్యార్థి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసూఫ్ అన్నారు. మంగళవారం మండలంలోని కుసంగి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం రూపొందించిన అభ్యసన దీపిక స్టడీ మెటీరియల్‌ను అందించారు. సర్పంచ్ అబేదా భేగం, హెచ్ఎం గోవర్ధన్ రాథోడ్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

మెదక్‌జోన్: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా చట్టం ఐసీడీఎస్‌ను వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని అంగన్‌వాడీ టీచర్స్ – హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ నర్సమ్మ అన్నారు. మార్చి ఒకటో తేదీ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ర్యాలీ, ధర్నాలు, 2న కలెక్టర్ ఆఫీస్ ఎదుట వంటవార్పు, 3న కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించనున్నారని అంగన్‌వాడీ టీచర్లు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



రేగోడ్(మెదక్): విద్యార్థులతో మాట్లాడుతున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్(మెదక్): శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకొని, శాస్త్రవేత్తలుగా ఎదగాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రం రేగోడ్‌లోని మోడల్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, మాజీ ఎంపీటీసీ ఎం.నరేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.
నర్సాపూర్: సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదం చేస్తుందని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె అన్నారు. పట్టణంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జామి, వైస్‌ప్రిన్సిపాల్ విశ్వనాథ్, బీవీఆర్‌ఐటీ ఏఓ బాపిరాజు, వైపర్ కాలేజీ ఏఓ సురేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.
టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌తో పాటు బొడ్మట్‌పల్లి, కేజీబీవీ, మోడల్ స్కూల్‌ల్లో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు డ్రోన్ కెమెరా, ఎయిర్ కూలర్, హైడ్రాలిక్ లిఫ్ట్, కాయిన్ మిషన్, రెస్టింగ్ రూమ్‌లు అందరిని ఆకట్టుకున్నాయి. టేక్మాల్‌లో హెచ్ఎం వసంత, బొడ్మట్‌పల్లిలో ఉపాధ్యాయులు శివ శంకర్, ఇందిర ప్రాజెక్ట్ నిర్వహణను పర్యవేక్షించారు.
రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఎస్ఎంసీ చైర్మన్ బావకర్, హెచ్ఎం జ్యోతి పరిశీలించారు.
మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో ఉన్నత పాఠశాల్లో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు పలు నమూనాలను ఏర్పాటు చేశారు. హెచ్ఎంలు వెంకటస్వామి, సత్యం, యాదగిరి ఉన్నారు.
రామాయంపేట(మెదక్): పట్టణంలో మంజీరా విద్యాలయం, వివేకానంద విద్యాలయాల్లో మంగళవారం సైన్స్‌ఫెయిర్ ఘనంగా ప్రారంభమైంది. వివేకానందలో ఎస్ఐ రంజిత్, మంజీరా స్కూల్‌లో మరో ఎస్ఐ రాంచందర్‌నాయక్ సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రెండు స్కూళ్ల కరస్పాండెంట్లు రాంకుమార్, జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
అల్లాదుర్గం(మెదక్): మండలంలోని ప్రభుత్వ, కస్తూర్బా విద్యాలయంలో మంగళవారం సైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు.
చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్, ఫైజాబాద్ ఉన్నత పాఠశాలల్లో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు.
చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.
నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల పరిధిలోని నందిగామ, నస్కల్ గ్రామాలలోని పలు పాఠశాలలో సర్ సీ.వీ.రామన్ జయంతి సందర్భంగా సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు.
తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ పరిశీలించారు.
కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఎంపీపీ మంజుల, సర్పంచ్ సుజాత, హెచ్ఎం సయ్యద్ ఖాజా అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని మోడల్‌స్కూల్, జెడ్పీహెచ్ఎస్ తదితర పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్‌ను ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



అల్లాదుర్గం(మెదక్): జెడ్పీ బాలికల పాఠశాలలో..



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో ..

'ప్రొటోకాల్‌ను విస్మరిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి'

చేగుంట(తూప్రాన్): ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రొటోకాల్‌ను విస్మరించి కార్యక్రమాలు చేస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండిస్వామి అన్నారు. చేగుంటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చిన్నశివునూర్ గ్రామంలో మంగళవారం కంటివెలుగు ప్రారంభోత్సవంతో పాటు పలు కమ్యూనిటీ భవనాల శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎంపీ ప్రొటోకాల్‌కు విరుద్ధంగా పాల్గొన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎంపీ గ్రామాల పర్యటనలో ప్రొటోకాల్‌ను విస్మరించరాదన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు బాలచందర్, రఘువీర్, నాగభూషణం, వెంకటస్వామి, నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, మండలాధ్యక్షుడు భూపాల్, రైతు సంఘం నాయకులు రఘుపతి, చందూ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండిస్వామి

బీరప్ప ఉత్సవాలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఏటిగడ్డ మాందాపూర్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న బీరప్ప ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దేవాలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో గొల్ల కురుమల సంక్షేమ భవనానికి గతంలో అందించిన నిధులకు మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు సంతోష్‌రావు, మండల అధ్యక్షుడు గౌరీశంకర్, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని పసుపులేరు ఒడ్డున గల రేణుకాఎల్లమ్మ ఆలయంలో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం నాయకులు సురేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సన్మానం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని ఎంపీడీఓ కార్యాలయ వాచ్‌మెన్ సయ్యద్ జాఫర్ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఎంపీపీ హరికృష్ణ జాఫర్ దంపతులను సన్మానించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తిరుపతిరెడ్డి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జీవన్, బీఆర్ఎస్ తదితరులు ఉన్నారు.

వసతి గృహంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి నాగరాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం సాక్షి దినపత్రికలో ఇదేం హాస్టల్.. అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన నాగరాజ్‌గౌడ్ అల్లాదుర్గం బాలికల బీసీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్‌లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొన్ని అద్దె హాస్టల్‌ల్లో కొన్ని సమస్యలు ఉన్నా.. ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



బాలికలతో మాట్లాడుతున్న నాగరాజ్‌గౌడ్

బాలల హక్కులను పరిరక్షించాలి

రామాయంపేట(మెదక్): జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్యవైశ్యభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీపీఓ కరుణశీల మాట్లాడుతూ.. బాలల హక్కులను పరిరక్షించడం కోసమే కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మధూకర్, మున్సిపల్ కౌన్సిలర్ యాదగిరి, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.
వెల్దుర్తి(తూప్రాన్): బాలల పరిరక్షణే ధ్యేయంగా అందరూ పని చేయాలని ఎంపీపీ స్వరూప అన్నారు. మండల కేంద్రం వెల్దుర్తిలో మంగళవారం బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా ఎంపీపీ స్వరూప, కన్వీనర్‌గా సీడీపీఓ స్వరూపరాథోడ్‌తో పాటు 13మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ యాదగిరి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బోరు మోటారు ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో మండల పరిషత్ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటారును మంగళవారం ఎంపీపీ భాగ్యలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, ఉపసర్పంచ్ జీవన్, కాంగ్రెస్ నాయకులున్నారు.

◆ వరిలో అగ్గితెగులు నివారించుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు వరి పంటలో అగ్గితెగులు వ్యాధిని నివారించుకోవాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం వరి సాగుపై కౌడిపల్లి, రాజిపేట, మహ్మద్‌నగర్ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల ఏఈఓలు దివ్య, సృజన, రైతులు పాల్గొన్నారు.

◆ మురికి నీటితో ఇబ్బందులు

నర్సాపూర్: మురికినీటితో ఇబ్బందులు పడుతున్నామని మున్సిపాలిటీలోని 9వ వార్డులోని మెదక్ రోడ్డును ఆనుకుని ఉన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మంగళవారం మున్సిపల్ మేనేజర్ మధుసుదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. నీటి కాల్వ ఆక్రమణలకు గురవడంతో మురికి నీరు తమ కాలనీలోని ఖాళీ ప్లాట్లతో పాటు తమ భవనాల చుట్టూ పక్కల ప్రాంతానికి వచ్చి చేరుతుందన్నారు. దీంతో మురికి నీరు నిలుస్తున్నందున దోమలు పెరుగుతున్నాయని, వాటితో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని భిక్షపతి, ప్రసన్నకుమార్, నవీన్ పాషా, లక్ష్మణ్ తదితరులు కోరారు.

◆ నిందితులను ఉరి తీయాలి

నర్సాపూర్: మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని నెలరోజుల్లో గుర్తించి ఉరి తీయాలని టీడీపీ మెదక్ పార్లమెంటరీ అధ్యక్షుడు రమేష్‌గుప్తా అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. గిరిజన బిడ్డ ప్రీతి ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సంపాదించి చదువుతుండగా కాలేజీలో ఎదురైన వేధింపులను తట్టు కోలేక ఆమె ఆత్మహత్య చేసుకుందని విచారం వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే గుర్తించి ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

◆ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం తలపెట్టిన చలో ఇందిరాపార్క్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ్వంపేటలో కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

◆ విశ్వకర్మ మండప నిర్మాణానికి భూమిపూజ

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంట సమీపంలోని విరాట్ విశ్వకర్మ మండపం నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మంగళవారం భూపూజ చేశారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు కపాచారి, పైడి శ్రీధర్ గుప్తా, భిక్షపతి, పెద్దచింతకుంట సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

◆ టీపీటీఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ టీపీటీఎఫ్ అభ్యర్థి వినయ్‌బాబును గెలిపించాలని టీపీఎఫ్ మండల కమిటీ కోరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

◆ సమయపాలన పాటించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని, సమయపాలన పాటించాలని నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమభార్గవి తెలిపారు. మంగళవారం కౌడిపల్లి అంగన్‌వాడీ సెక్టర్ సమావేశానికి హాజరై, మాట్లాడారు. సూపర్‌వైజర్ శశికళ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

◆ నార్సింగి ఎంపీపీ సమావేశం వాయిదా

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం కోరంలేక వాయిదా పడింది. ఎంపీపీ సబిత ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభం కాగా, పలు శాఖల అధికారులు హాజరైనా.. కోరంకు తగ్గట్టుగా ఎంపీటీసీలు హాజరుకాలేదు. దీంతో సమావేశాన్ని బుధవారంకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

◆ బీజేపీ కార్నర్ మీటింగ్

మెదక్‌జోన్: పట్టణంలో నిర్వహించిన బీజేపీ కార్నర్ మీటింగ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మెదక్ పట్టణాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ, తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



చేగుంటలో కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూక్‌హుసేన్ మంగళవారం కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్ని రకాల సంక్షేమంతో ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ.. జీఓ 58, 59తో భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, వందగజాల లోపు ఉంటే ఉచితంగా 2వందల గజాలపైన ఉన్న భూములకు నామినల్ ఫీజును చెల్లించి పట్టా సర్టిఫికెట్‌ను పొందాలన్నారు. ఆయుష్మాన్‌భారత్‌లో భాగంగా గ్రామంలోని పేదలు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. 37 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కలతో పాటు పట్టా సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.
చేగుంట(తూప్రాన్): కంటివెలుగు పేదలకు వరం లాంటిదని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నశివునూర్ గ్రామంలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూక్‌హుసేన్‌లు ప్రారంభించారు. అనంతరం శివాలయ, ఎస్సీ, గౌడసంఘం కమ్యూనిటీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపసర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎల్లం, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.
రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ అశోక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఎంపీటీసీ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

పంటరుణాలపై అవగాహన కల్పిస్తున్నాం



నర్సాపూర్ రూరల్: పంటలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ రైతు క్రాప్‌లోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిలప్‌చెడ్ రైతువేదికలో ఆయన మండల రైతు సమన్వయకర్త రాజిరెడ్డితో కలసి మండల రైతులకు క్రాప్‌లోన్ గురించి అవగాహన కల్పించారు.
నర్సాపూర్ రూరల్: పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలని నర్సాపూర్ ఎస్‌బీఐ అగ్రికల్చర్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్‌లు రైతులకు సూచించారు. మండలంలోని లింగాపూర్ రైతువేదికలో బ్యాంకు రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఏఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
చిన్నశంకరంపేట(మెదక్): పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ మెదక్ ఏడీఏ విజయ నిర్మల కోరారు. మండల కేంద్రంతో పాటు మడూర్, గవ్వలపల్లి రైతు వేదికలో రైతులకు పంట రుణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ ప్రసాద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, ఏఓ లక్ష్మీప్రవీణ్, ఏఈఓ శ్రీనివాస్ తదితరులున్నారు.
కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోత్తంశెట్టిపల్లి చౌరస్తాలోని కెనరా బ్యాంక్, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఏఓ శ్వేత కుమారి, బ్యాంక్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్ రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని నాగులపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, సర్పంచ్ సేనాధిపతి, ఎంపీటీసీ మేఘమాల కిషన్, రఘుపతి రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, పంబల భిక్షపతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలు రేణుకా ఎల్లమ్మకు బోనాలు తీశారు. డప్పు చప్పుళ్లతో బోనాలు ఊరేగించి అమ్మవారికి మహిళలు సమర్పించారు.



బోనాలతో మహిళలు

కమ్యూనిటీ కనెక్టివిటీ



మాట్లాడుతున్న పోలీసులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి కాలనీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివసిస్తున్న వ్యక్తుల వివరాలను ఆధార్‌కార్డును అడిగి తెలుసుకున్నారు. సరైన పత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలు, 1 టాటాఏస్ వాహనాన్ని సీజ్ చేశారు. అనంతరం గ్రామ చావిడీవద్ద సమావేశం నిర్వహించి, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్, రామాయంపేట ఎస్ఐ రంజిత్, నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్‌తో పాటు 25 మంది పోలీస్‌లు పాల్గొన్నారు.

ప్రీతికి ఘన నివాళి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమావత్ వినోద్ ఆధ్వర్యంలో గిరిజన బిడ్డ మెడికో ప్రీతి మృతికి నిరసనగా మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలసి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సులేమన్, కరుణాకర్ రెడ్డి, వెంకట్, దుర్గాప్రసాద్, కరుణాకర్ పాల్గొన్నారు.



నిజాంపేటలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



మాట్లాడుతున్న రవీందర్, సంఘం నాయకులు

నర్సాపూర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి గుర్రపు చెన్నకేశవ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ రవీందర్ కోరారు. ఆయన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నర్సాపూర్‌లో మాట్లాడారు. ఆయన వెంట పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామ్యానాయక్, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శి చందర్, నాయకులు రామచంద్రారెడ్డి, వెంకట్రాంరెడ్డి, లాలు, చెన్న, రమేష్, స్వరూప, రాణి, వీరేశం, భాగ్యలక్ష్మి, నాగభూషణం, ఇంతియాజ్, రాజు, సత్యం, జహంగీర్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

నర్సాపూర్ రూరల్: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మూసాపేటలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజ్, నర్సాపూర్ పట్టణ కార్యదర్శి బాలరాజ్, శక్తి సహాయం భాస్కర్, శ్రీనివాస్, మల్లేశ్, మూసాపేట గ్రామస్తులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న మల్లేశ్‌గౌడ్